# <u>పత్రికా ప్రకటన</u>

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, మార్చి 2013 నందు నిర్వహించు యస్ యస్ సి పబ్లిక్ పరీక్షల రెగ్యులర్ అభ్యర్థుల మాన్యుస్క్రిప్ట్ నామినల్ రోల్స్ డాటా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్ సైట్ **"www.bseap.org"** నందు ఉంచబడినది.

కావున, సంబంధిత ప్రధానోపాధ్యాయులందరు పై వెబ్ సైట్ లో కెళ్లి తమ పాఠశాల కోడ్ నంబరును (School code) ఎంటర్ చేసి మాన్యుస్క్రిప్ట్ నామినల్ రోల్స్ డాటా ను డౌన్ లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకొనవలసినదిగా కోరడమైనది. తమ పాఠశాల రికార్డులతో సదరు అభ్యర్థుల డాటా ను పరిశీలించి ఏవైనా తప్పులు గమనించిన యెడల సదరు ప్రింట్ కాపీనందు సరిచేసి సంతకము చేసి సంబంధిత ఉప విద్యాశాఖాధికారి ద్వారా ఈ క్రింద తెలిపిన Schedule ప్రకారము తమ జిల్లా విద్యాశాఖాధికారికి అందజేయవలసినదిగా కోరడమైనది.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులందరు, అభ్యర్థుల అన్ని వివరములు అనగా అభ్యర్థి పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, పుట్టిన తేది, కులము, అంగవైకల్యం కోడ్, మీడియం మరియు సబ్జెక్టు/పేపరు కోడ్ లు వివరముగా పరిశీలించ వలసినదిగా కోరడమైనది. ఒక వేళ తప్పులను సరిచేయని యెడల, తదుపరి ఏ విధమైన సవరణలను బోర్డ్ అంగీకరించదని తెలియజేయడమైనది.

మాన్యుస్క్రిప్ట్ నామినల్ రోల్స్ డాటా వెబ్ సైట్ నందు తేది **24-01-2013** నుండి తేది **30-01-2013** వరకు మాత్రమే ఉంచబడును.

ప్రధానోపాధ్యాయులందరు సవరించిన నామినల్ రోల్సు ను సంబందిత ఉపవిద్యాశాఖాదికారి కార్యాలయములో తేది 31-01-2013 లోగా సమర్పించవలెను.

జిల్లా విద్యాశాఖాధికారి
నెల్లూరు